జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 6 జూన్ 2026 పేజీలు : 14



2 లో..

## నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం




# ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాం
# పరిశీలించిన జిల్లా కలెక్టర్

నల్గొండ జూన్ 05(ప్రజాజ్యోతి ప్రతినిధి):

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదామును జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అఖిల పక్ష ప్రతినిధులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయా ఆవరణలో ఉన్న గోదాంకు ఆయన అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఆయా పార్టీల రాజకీయ ప్రతినిధులతో కలిసి వారి ఎదురుగా గోదామును తెరిపించి గోదాంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వి వి ఫ్యాట్ లను పరిశీలించడమే కాక వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా ప్రతి మూడు నెలలకు ఒకసారి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచే గోదాములో ఉన్న ఈవీఎంలు, వివి ప్యాడ్ లను పరిశీలించడంలో భాగంగా ఈ తనిఖీ చేసినట్లు ఎన్నికల విభాగం అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్ నాయక్, టిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, సిపిఐ ఎం నుండి నర్సిరెడ్డి, టిడిపి నుండి ఏ. రవి, ఎంసీపి నుండి ఎండి రఫీ, బిఎస్ పి నుండి



యాదగిరి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత ..

### ఎఫ్ డి వో సంగీత



నాగార్జునసాగర్,జూన్ 5 ప్రజా జ్యోతి

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా అటవీ శాఖ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకారం అందించాలని నాగార్జునసాగర్ అటవీ డివిజన్ అధికారి సంగీత అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అటవీ డివిజన్ నెల్లికల్ అర్బన్ పార్కు పరిధిలో పలు రకాల మొక్కలను నాటారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ఉత్సవాలలో భాగంగా జూన్ 1 నుండి జూన్ 12వ తేదీ వరకు సాగర్ అటవీ డివిజన్ పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో నిమ్మా నాయక్ తండ సర్పంచ్ బాబు నాయక్ ,సెక్షన్ ఆఫీసర్ రమేష్ పాల్గొన్నారు.



## వలిగొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్

వలిగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ శుక్రవారం వార్షిక తనిఖీలో భాగంగా పరిశీలించారు. ముందుగా పోలీసు సిబ్బంది యూనిఫాం ధరించే విధానం, వ్యక్తిగత సామగ్రిని తనిఖీ చేసిన ఆయన, అనంతరం పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను సందర్శించారు

2

### థ్రెడ్ పోచంపల్లి ఎగ్జిబిషన్‌తో చేనేత
# కళకు ప్రపంచ వేదిక

హైటెక్స్‌లో మూడు రోజుల చేనేత ప్రదర్శన ప్రారంభం

-- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2





## పచ్చదనమే భావితరాలకు భద్రమైన భవిష్యత్..

వార్త 8లో

# నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం

**గరిడేపల్లి, జూన్ 05 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని గడ్డిపల్లి సీడ్స్ కంపెనీలను గరిడేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యాజమాన్యాల కు పలు సూచనలు చేసిన ఎస్ఐ, కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అన్ని రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. రైతుల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా నకిలీ విత్తనాల పంపిణీకి పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# వలిగొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్

## రికార్డుల నిర్వహణ, సైబర్ కేసులు, సీసీటీవీ వ్యవస్థపై సమీక్ష

**వలిగొండ జూన్05(ప్రజాజ్యోతి న్యూస్)**

వలిగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ శుక్రవారం వార్షిక తనిఖీలో భాగంగా పరిశీలించారు. ముందుగా పోలీసు సిబ్బంది యూనిఫాం ధరించే విధానం, వ్యక్తిగత సామగ్రిని తనిఖీ చేసిన ఆయన, అనంతరం పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లోని జనరల్ డైరీ, హెల్ప్ డెస్క్ విధులు, కోర్టు రికార్డు గదిని పరిశీలించిన ఎస్పీ, ఎవిడెన్స్ ప్రాపర్టీని క్రమబద్ధంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పిటిషన్లు, పెండింగ్ కేసుల వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. సీసీటీఎన్ఎస్, సీఐఎస్ఆర్ పోర్టల్ల పనితీరును సమీక్షించిన ఆయన, సైబర్ నేరాలకు సంబంధించిన పాత కేసుల వివరాలను పరిశీలించారు. లాక్అప్ గదులను తనిఖీ చేసి అక్కడ ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరుపై ఆరా తీశారు. రౌడీషీటర్ల రికార్డులను పరిశీలించిన ఎస్పీ వారి ప్రవర్తన, పర్యవేక్షణ వివరాలను తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న రికవరీ వాహనాలను పరిశీలించి, వాటిపై సంబంధిత క్రైమ్ నంబర్లను స్పష్టంగా ప్రదర్శించి క్రమపద్ధతిలో ఉంచాలని ఆదేశించారు. ఈ తనిఖీల లో చౌటుప్పల్ డివిజన్ డీఎస్పీ మధుసూదన్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్‌హెచ్ఓ యుగేందం పాల్గొన్నారు.



# థ్రెడ్ పోచంపల్లి ఎగ్జిబిషన్‌తో చేనేత కళకు ప్రపంచ వేదిక

## హైటెక్స్‌లో మూడు రోజుల చేనేత ప్రదర్శన ప్రారంభం

## -- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**భువనగిరి జూన్05(ప్రజా జ్యోతి న్యూస్)**

హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో శుక్రవారం ప్రారంభమైన "థ్రెడ్ పోచంపల్లి" చేనేత ఎగ్జిబిషన్‌కు రాష్ట్ర వ్యవసాయ, చేనేత-జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శ్రీకారం చుట్టారు. జూన్ 5 నుంచి 7వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శన ద్వారా పోచంపల్లి చేనేత కళకు అంతర్జాతీయ గుర్తింపు మరింత పెంచడమే లక్ష్యమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం గోవర్ధన్, గజం అంజయ్య తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పోచంపల్లి ఇక్కత్ చేనేత కళ తెలంగాణకు గర్వకారణమని, జీఐ ట్యాగ్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. వేల ఏళ్ల చరిత్ర కలిగిన చేనేత సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండున్నర సంవత్సరాల్లో చేనేత రంగం అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం రూ. 1,400 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు వెల్లడించారు.

గ్లోబలైజేషన్ సవాళ్లను ఎదుర్కొనేందుకు రాష్ట్రంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఏర్పాటు చేసి, చేనేత కుటుంబాల పిల్లలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, డిజైన్లు, మార్కెటింగ్ నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి నేతన్నలు అగ్గిపెట్టెలో పట్టేంత సన్నని చీరలను నేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారని కొనియాడారు. చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం అంటే ఒక నేతన్న కుటుంబానికి అండగా నిలవడమేనని అన్నారు. ఈ ఎగ్జిబిషన్ ద్వారా చేనేత కార్మికులకు కొత్త మార్కెటింగ్ అవకాశాలు లభించి, వారి ఆదాయం పెరగాలని ఆకాంక్షించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 12 వేల మంది చేనేత కార్మికులు, అనుబంధ వృత్తిదారులు ఈ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్న మంత్రి, సుమారు 100 చేనేత స్టాల్స్‌తో పాటు స్వయం సహాయక సంఘాల స్టాల్స్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ చేనేత కార్మికులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించడం, పోచంపల్లి చేనేత వైభవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పడమే ఈ ప్రదర్శన ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తడక వెంకటేశం, చేనేత శాఖ అధికారులు, చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, కళాకారులు, నేతన్నలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బండారి స్వప్న రాము

**వలిగొండ జూన్ 05(ప్రజాజ్యోతి న్యూస్):**

వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన వేముల ఎల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రోజున మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబం కావడంతో అదే గ్రామానికి చెందిన సర్పంచ్ కంటెస్టెంట్ అభ్యర్థి బండారి స్వప్న రాము 5000 రూపాయలను, 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయంగా అందచేసి, వారి కుటుంబానికి ఆసరాగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులిగిల్ల గ్రామంలో ప్రతి పేద కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటామని అనారోగ్యం తో చనిపోయిన కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బండారి శ్రీకాంత్, వేముల ప్రశాంత్, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు .



# పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది.. సబ్ జడ్జి కే సురేష్



**కోదాడ టౌన్, జూన్ 5 (ప్రజా జ్యోతి):**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ కోర్టు ఆవరణలో శుక్రవారం మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కోదాడ సబ్ జడ్జి కే. సురేష్ న్యాయమూర్తులు, న్యాయవాదులు కలిసి కోర్టు ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా సబ్ జడ్జి కే. సురేష్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోకుంటే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. భవిష్యత్ తరాలకు మనం స్వచ్ఛమైన గాలిని, కలుషితం కాని నీటిని అందించాలంటే నేటి నుంచే పెద్దఎత్తున వృక్షాలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, అవి పెరిగే వరకు బాధ్యతగా సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కే. భవ్య, ఫస్ట్ ఏడీఎం జడ్జి మహమ్మద్ ఉమర్ , సెకండ్ ఏడీఎం జడ్జి జాకియా సుల్తానాలతో పాటు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, కెవి రావు, హేమలత, పెద్దబ్బాయి, తాటి మురళి, ఉయ్యాల నరసయ్య, శరత్ కుమార్, నవీన్ కుమార్, రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఎరువులు

**చింతలపాలెం, జూన్ 5 (ప్రజా జ్యోతి):**

చింతలపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ)లో ప్రస్తుతం 1,571 బస్తాల ఎరువుల నిల్వ అందుబాటులో ఉందని వ్యవసాయ అధికారి శశాంక్, సొసైటీ చైర్మన్ రంగాచారి, సీఈఓ యలమంద సంయుక్తంగా తెలిపారు. సోమవారం నుంచి రైతులకు ఎరువుల పంపిణీ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. త్వరలో మరో విడత ఎరువుల స్టాక్ వచ్చే అవకాశం ఉన్నందున ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిల్వను రైతులకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎరువులు అవసరమైన రైతులు



సొసైటీని సంప్రదించి తమ అవసరాలకు అనుగుణంగా ఎరువులు పొందాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## మొక్కలను నాటడమే కాదు సంరక్షించడం మనందరి బాధ్యత

## మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు

**కోదాడ టౌన్, జూన్ 5 (ప్రజా జ్యోతి):**

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు



పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శు



క్రవారం పట్టణంలోని ప్రధాన రహదారిపై డివైడర్ల మధ్య ఉన్న మొక్కలను కాపాడుకునేందుకు మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, సిబ్బందితో కలిసి చైర్ పర్సన్ స్వయంగా చెట్లకు పాదులు చేసి, ఎరువులు వేసి, నీళ్లు పోశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ కేవలం మొక్కలను నాటడమే కాకుండా, వాటిని వృక్షాలుగా మార్చే వరకు సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. పచ్చని చెట్లతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని పేర్కొంటూ పట్టణ ప్రజలందరికీ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, కమిషనర్ రమాదేవి, డి ఈ సాయి లక్ష్మి, కౌన్సిలర్లు ఎలమందల నరసయ్య, గంధం పాండు, మాజీ కౌన్సిలర్ కాజా మొయినుద్దీన్, కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు, మైలారి శెట్టి భాస్కర్, ధన మూర్తి, క్షత్రయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని కాపాడుదాం

## - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

**హాలియా,జూన్5(ప్రజా జ్యోతి)**

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన తల్లి పేరుతో కనీసం ఒక మొక్క నైనా నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.మొక్కలు నాటడం తో పాటు వాటి సంరక్షణ బాధ్యత



మనపైనే ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మొయినుద్దీన్,కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు,కో ఆప్షన్ సభ్యుడు రషీద్,ప్రధానోపాధ్యాయులు గూండా కృష్ణమూర్తి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు పూర్తి చేయించలేని ఎమ్మెల్యే సామెల్ రాజీనామా చేయాలి

**మోత్కూరు, జూన్ 5 (ప్రజా జ్యోతి):**

మోత్కూరు నుండి రాజన్న గూడెం వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయకపోతే నేను జూన్ 5వ తేదీన దీక్షకు కూర్చుంటానని అధికారులను పత్రికా ముఖంగా హెచ్చరించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ తక్షణమే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ రోడ్డు పనులు పూర్తి చేయకపోతే దీక్ష చేస్తానని ఆర్ అండ్ బి అధికారులను ఎమ్మెల్యే హెచ్చరించినా పనులు ప్రారంభం కాలేదంటే ఎమ్మెల్యే మాటపై అధికారులకు ఎంత గౌరవం ఉందో అర్థం అవుతుందని అన్నారు.



గత ప్రభుత్వంలో మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ రూ.5.80 కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభం చేశారని, కానీ నేటికీ పనులు పూర్తి కాలేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు రాగానే హంగామా చేసి గెలిచిన తరువాత ఇప్పుడెందుకు మౌనంగా ఉన్నారో, ఇప్పటికి ముగ్గురు నలుగురు కాంట్రాక్టులు ఎందుకు మారుతున్నారో, మీ లోగుట్టు వ్యవహారం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజల క్షేమం కంటే కమిషన్లే ముఖ్యమా అని అన్నారు. మీరు గనుక కమిషన్స్ కోసం ఆశపడకపోతే ఈరోజు కచ్చితంగా దీక్ష చేసేవారన్నారు. రోడ్డు పనులు ఎప్పుడో పూర్తయ్యావని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే మున్సిపాలిటీలో కో అప్షన్ ఎన్నికలు జరపని అసమర్థ ఎమ్మెల్యే సామెల్ అన్నారు. సొంత పార్టీ కౌన్సిలర్లే ఎమ్మెల్యే మాట వినడం లేదు... ఇగ అధికారులు ఏమింటారని ప్రజల్లో చర్చ జరుగుతుందని అన్నారు.

# ప్రజా పోరాటాలు నిర్మించడమే ఎలుగల బాలయ్యకు నిజమైన నివాళి

**ఆలేరు జూన్ 5 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సిపిఎం మాజీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ ఎలుగల బాలయ్య గారి 5వ వర్ధంతి సభ సిపిఎం కార్యాలయంలో జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఎలుగల బాలయ్య గారు తాను జీవించినంత కాలం ఎర్రజెండా పట్టుకొని పేదలు, కార్మికులు కర్షకుల కోసం పాటుపడిన వ్యక్తి అని నిరంతరం సమాజంలో అట్టడుగు వర్గాల బాబు కోసం పరితపించిన వ్యక్తి అని అన్నారు ఆయన తన జీవితంలో సిపిఎం పార్టీ నాయకత్వంలో పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు కోసం అనేక పోరాటాలలో అగ్ర భాగాన నిలిచిన వ్యక్తి అని అంతేకాకుండా సామాజిక పోరాటాలు కుల కుల వివక్షత వ్యతిరేకంగా పోరాటాలలో ఎర్రజెండా పట్టి ముందు బాగా నడిచిన వ్యక్తి మన అందరికీ ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు నేటి తరుణంలో పూటకో పార్టీలు మారుస్తున్న కాలంలో కూడా తన నమ్మిన సిద్ధాంతం కోసం ఎర్రజెండా పట్టి జీవితాంతం ఆ బాటలో నడవడం నిజంగా అది కొంతమందికే సాధ్యమవుతుందని అందులో ఎలుగల బాలయ్య



గారు ముందు వరుసలో ఉన్నారని అన్నారు సమాజంలో అంచివేతకు గురవుతున్న అట్టడుగు వర్గాల శ్రేయస్సు కోసం పోరాటాలు నిర్మించడమే బాలయ్య గారికి నిజమైన నివాళి అని ఆయన అన్నారు ముందుగా పట్టణ నాయకత్వము బాలయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ ,వడ్డేమాన్ బాలరాజు, ఘనగాని మల్లేష్ ,చేన్న రాజేష్ ,మొరిగాడి అజయ్, మొరిగాడి అశోక్, మొరిగాడి లక్ష్మణ్, ఎలుకల కుమారస్వామి , యాసారపు ప్రసాద్ ,బర్ల సిద్ధులు, గొడుగు దాసు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

**ఆలేరు జూన్ 5 ప్రజా జ్యోతి**

వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమార స్వామి గౌడ్ అన్నారు. జాతీయ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను కొట్టడం వల్ల వాతావరణ సమతుల్యత దెబ్బతిని వర్షాలు సకాలంలో పడవని అదేవిధంగా గాలిలో ప్రాణవాయువు తక్కువై ప్రజలు రోగాల బారిన పడతారని ఆవేదన వ్యక్తం చేశాడు. రాబోయే తరాలకు వారసత్వ ఆస్తిగా చెట్లను అందించాలని ప్రజలను



కోరారు. సకాలంలో వర్షాలు కురవాలన్నా చెట్లు ఉండాలని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ వడ్డేపల్లి కిషన్ నాయకులు పిన్నింటి రవి, భాస్కర్ కొండి మధుసూదన్ రెడ్డి, చింతకింది నాగరాజు జూకంటి మల్లికార్జున్ జన్ని మైపాల్ ఎలగందుల నాగరాజు కాంద్రాజు శ్రీనివాస్ , శ్రీనాథ్ ,గిరిపోయిన పరుశరాములు చింతకింది భాస్కర్ శివ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులుగా సిరికొండ మధు,

## – సాగర్ కన్వీనర్‌గా చంద్రమౌళి నాయక్ నియామకం

**నాగార్జున సాగర్ జూన్ 5 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యులుగా సిరికొండ మధు, అలాగే నాగార్జున సాగర్ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్‌గా చంద్రమౌళి నాయక్ నియమితులయ్యారు. శుక్రవారం ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు నియామక పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా నియమితులైన సిరికొండ మధు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆశయాలకు అనుగుణంగా ఫోరాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులందరినీ ఏకం చేసి, వారి హక్కుల సాధన కోసం నిరంతరం అండగా ఉంటామని స్పష్టం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్‌కు, ఫోరం కమిటీకీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నాగార్జున సాగర్ కన్వీనర్ చంద్రమౌళి నాయక్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే హైస్కూల్, కళాశాల విభాగాల్లో విద్యార్థి నాయకుడిగా పనిచేస్తూ సామాజిక సేవా రంగంలో ఉన్నానని తెలిపారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం టౌన్ అధ్యక్షుడిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా నిరంతరం సామాజిక న్యాయం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తున్నట్లు పేర్కొన్నారు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2008 నుండి జాయింట్ యాక్షన్ కమిటీ లో ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేసి, ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించానని చంద్రమౌళి నాయక్ గుర్తుచేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో లాఠీ దెబ్బలకు, కేసులకు బెదరకుండా పోరాడానని, ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతూ ప్రజాసేవ చేస్తున్నానని చెప్పారు, ఉద్యమకారుల సంక్షేమం కోసం, వారి హక్కుల సాధన కోసం నాగార్జున సాగర్ ఫోరాన్ని బలోపేతం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీకి, తోటి ఉద్యమకారులకు ఈ సందర్భంగా చంద్రమౌళి నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.





# వ్యవసాయ భూమి సేల్ డీడ్ పోయినది

**గరిడేపల్లి, జూన్ 05(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని కుతుబ్‌షాపురం (అగ్రహారం) గ్రామానికి చెందిన ఆకుల అమల భర్త సైదులు తన వ్యవసాయ భూమికి సంబంధించిన అసలు సేల్ డీడ్ (రిజిస్ట్రేషన్ పత్రం) పోగొట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆమె నోటరీ అఫిడవిట్ విడుదల చేశారు. 2026 ఏప్రిల్ 13న హుజూర్‌నగర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లే సమయంలో, బైక్ ట్యాంక్ కవర్‌లో ప్లాస్టిక్ సంచిలో ఉంచిన సేల్ డీడ్ పత్రాలు కుతుబ్ షాపూరం నుండి గరిడేపల్లి వరకు ప్రయాణించే క్రమంలో మార్గ మధ్యంలో ఎక్కడో జారిపడినట్లు తెలిపారు. ఈ విషయమై గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు పత్రికా ప్రకటన కూడా ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఎవరికైనా ఆ పత్రాలు లభించినట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా సెల్ నంబర్ 9951512548 సమాచారం అందించగలరని కోరారు.

# ప్రీ - ప్రైమరీ పాఠశాలల్లో ఉద్యోగాల భర్తీ

చింతలపాలెం, జూన్ 5 (ప్రజా జ్యోతి): చింతలపాలెం మండల పరిధిలోని నాలుగు ప్రీ - ప్రైమరీ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైనట్లు మండల విద్యాధికారి ఎన్. శ్రీనివాస్ తెలిపారు. ప్రీ - ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు పురుషులు, మహిళలు ఇద్దరూ దరఖాస్తు చేసుకోవచ్చని, ఆయా పోస్టులకు మాత్రం మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ (10+2) ఉత్తీర్ణతతో పాటు ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్ లేదా ప్రైమరీ టీచింగ్‌లో డిప్లొమా అర్హత ఉండాలని, ఆయా పోస్టుకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో అదే గ్రామం, మండలం, జిల్లాకు చెందిన వారికి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయని వివరించారు. ఎంపికైన వారికి ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు నెలకు రూ.8,000, ఆయా పోస్టుకు రూ.6,000 గౌరవ వేతనం అందజేయనున్నట్లు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ జూన్ 6 నుంచి 10 వరకు జరుగుతుందని, జూన్ 11న దరఖాస్తుల పరిశీలన నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, నివాస ధ్రువీకరణ పత్రాలతో సంబంధిత పాఠశాలలు లేదా మండల విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని మండల విద్యాధికారి నారపరాజు శ్రీనివాస్ సూచించారు.

## ప్రతి ఒక్కరూ మొక్కను నాటుదాం పర్యావరణ ప్రకృతిని కాపాడుదాం.

**త్రిపురారం జూన్ 5 ప్రజా జ్యోతి**

మండల కేంద్రంలో నీ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అంజనపల్లి గ్రామ పంచాయతీ సమావేశంలో కందుల వెంకటేశ్వర్లు సర్పంచ్ గారు ఉప సర్పంచ్ బుర్రి ఎల్లయ్య గారు వార్డు మెంబర్లు అంగన్వాడీ టీచర్లు వంగూరి దుర్గమ్మ గారు మదుపుమట్టమ్మ గారు గ్రామ కార్యదర్శి అవినాష్ గారు పాల్గొని పర్యావరణాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణ ప్రకృతిని కాపాడి కృషి చేయాలనీ గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించి అందరి సమక్షంలో ప్రేయర్ చేయడం జరిగినది ప్రకృతిని కాపాడి మన ధర్మాన్ని చాటుదాం..



# పచ్చదనం పెంచితేనే భవిష్యత్‌కు భరోసా

## ప్రపంచ పర్యావరణాన్ని పరిరక్షిద్దాం : జడ్జి అజయ్ కుమార్

**ఆలేరు జూన్ 5 ప్రజా జ్యోతి:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలేరు పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో శుక్రవారం ఆలేరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జూనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ మొక్కలను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి అజయ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. పెరుగుతున్న పట్టణీకరణ కారణంగా పచ్చని చెట్లు కనుమరుగవుతున్నాయని, ఇది భవిష్యత్



తరాలకు తీవ్ర ముప్పుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తే సమాజానికి, దేశానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. చెట్లు పెరిగితేనే స్వచ్ఛమైన గాలి, సమృద్ధిగా వర్షాలు, ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతాయని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించాలంటే పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కెవి ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం న్యాయవాదులు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం కోర్టు సిబ్బంది. అనంతరం న్యాయవాదులు, పోలీసు సిబ్బంది కలిసి కోర్టు ఆవరణలో పలు రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కోర్టు ఏపీపి ఉమ్మెర సిద్ధికి, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోటకూరి రాజు, న్యాయవాదులు వంగరి శివకుమార్, తుంగ హరికృష్ణ, గురుమూర్తి, సామల రమేష్, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతంగా యోగా శిక్షణలు

**అనంతగిరి జూన్ 05 (ప్రజాజ్యోతి):**

యోగా,ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యం లభిస్తుందని యోగ శిక్షకులు భద్రయ్య,మధు గురూజీలు అన్నారు. మండల పరిధిలోని అనంతగిరి పాల వరం కృష్ణాపురం గ్రామాల్లో మే 28 నుండి 10 రోజుల పాటు యోగా శిక్షణా తరగతులు విజయవంతంగా కొనసాగాయి.దీనిలో భాగంగా శుక్రవారం నిర్వహించిన యోగ శిక్షణలో గ్రామస్తులు యువత మహిళలు వృద్ధులు ఆసక్తితో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా యోగ శిక్షకులు భద్రయ్య మధు గురూజీలు మాట్లాడుతూ యోగా పురాతన ఆధ్యాత్మిక అభ్యాసం అన్నారు.యోగా చేయడం ద్వారా మనస్సు,శరీరాన్ని ఏకదాటిపై తీసుకు



రావచ్చన్నారు.రోజు వారి అనేక సమస్యలు ఎదురవుతాయని,అలాంటపుడు మానసిక ప్రశాంతత కోసం ప్రతి రోజు యోగా,ధ్యానం చేయడం ద్వారా ఆందోళన,ఒత్తిడి తగ్గి శరీరంలో నూతన ఉత్తేజం ఏర్పడుతుందన్నారు. ప్రజల విశేష స్పందనతో యోగా శిక్షణ విజయవంతంగా కొనసాగుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు.ఆరోగ్యవంతమైన యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవడం మనందరి బాధ్యతని ఆయన తెలిపారు.

# అభివృద్ధి -- సేవల సమన్వయంతో ఆలేరు ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య ప్రత్యేక కథనం

**ఆలేరు జూన్ 5 ప్రజా జ్యోతి**

ప్రజల మధ్యే పుట్టి... ప్రజల కోసమే నడిచే నాయకుడిగా ఆలేరు నియోజకవర్గ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న పేరు శ్రీ బీర్ల అయిలయ్య. సాధారణ కుటుంబం నుంచి ప్రజా నాయకుడిగా ఎదిగిన ఆయన, రాజకీయాన్ని అధికారంగా కాకుండా సేవగా భావిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికే తన జీవితాన్ని అంకితం చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా, ఆలేరు ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన అభివృద్ధి, సంక్షేమం, సేవలను సమానంగా ముందుకు తీసుకెళ్తూ ప్రజల ఆదరణను పొందుతున్నారు.

**ప్రజల మధ్యే పాలన... మార్నింగ్ వాక్‌తో సమస్యల పరిష్కారం**

ప్రతి ఉదయం గ్రామాల్లో మార్నింగ్ వాక్ నిర్వహించడం బీర్ల అయిలయ్య ప్రత్యేకతగా మారింది. ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కార మార్గాలు చూపించడం ద్వారా ఆయన ప్రజలకు మరింత చేరువయ్యారు. గ్రామాల్లో తాగునీటి సమస్యల నుంచి రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ వంటి సమస్యల వరకు ప్రజలు చెప్పిన ప్రతి అంశాన్ని గమనిస్తూ అక్కడికక్కడే స్పందించే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు."ప్రజలు ఎమ్మెల్యే వద్దకు రావాల్సిన అవసరం లేకుండా... ఎమ్మెల్యేనే ప్రజల వద్దకు వెళ్లాలి" అనే ఆలోచనతో ఆయన కొనసాగిస్తున్న ఈ ప్రజా పాలన ఆలేరు నియోజకవర్గంలో విశేష ఆదరణ పొందుతోంది.

**రైతు సంక్షేమమే లక్ష్యం**

వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన ఆలేరు నియోజకవర్గంలో రైతు సమస్యలను ప్రధానంగా గుర్తించిన బీర్ల అయిలయ్య గారు, చెరువుల పునరుద్ధరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. సొంత నిధులతో కాల్వలు తవ్వించడం, ఓటీలు ఏర్పాటు చేయించడం ద్వారా చెరువులు నింపే కార్యక్రమాలు చేపట్టారు. దీంతో పంటలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాల మట్టాలు కూడా పెరిగాయి.రైతు కుటుంబాల్లో ఆనందం చూడటమే తనకు నిజమైన సంతృప్తి అని పలుమార్లు పేర్కొన్న ఆయన, రైతు అభివృద్ధే గ్రామీణాభివృద్ధికి పునాది అనే నమ్మకంతో పనిచేస్తున్నారు

**సంక్షేమ పథకాల అమలులో ముందంజ**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో ఆలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ముందంజలో నిలిపారు. వికలాంగులకు, నిరుపేద కుటుంబాలకు 50 బస్తాల సిమెంట్ అందజేసి వారికి అండగా నిలిచారు.ప్రతి గ్రామంలో ఆడబిడ్డలకు పట్టుబట్టలు, యాట పోట్టెలు అందజేస్తూ కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతున్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ అసలు ధ్యేయమని భావిస్తూ ప్రతి కుటుంబానికి చేరువవుతున్నారు.

**అభివృద్ధి కార్యక్రమాలతో కొత్త దిశ**

ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి కీలకమైన అనేక ప్రాజెక్టులకు బీర్ల అయిలయ్య శ్రీకారం చుట్టారు. గంధమల్ల ప్రాజెక్ట్, మెడికల్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ స్కూల్, 100 పడకల ఆస్పత్రి, వేద పాఠశాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి ప్రాంత అభివృద్ధికి కొత్త దిశను చూపించారు.ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆలేరు అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు కోలనుపాక, కాల్వపల్లి, బేగంపేట ప్రాంతాల్లో బ్రిడ్జిల నిర్మాణాలకు కృషి చేసి ప్రజల రాకపోకలకు సౌకర్యం కల్పించారు.

**వాసాలమర్రి దత్తత... పల్లె అభివృద్ధికి నాంది**

ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన వాసాలమర్రిని దత్తత తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనం. అక్కడ 200 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టి పేద కుటుంబాలకు కొత్త ఆశలు కల్పించారు. గ్రామీణాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని మౌలిక సదుపాయాల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

**యాదగిరిగుట్టకు పూర్వ వైభవం**

యాదగిరిగుట్ట ఆలయం ఆలయంలో పూర్వ ఆచారాలను పునరుద్ధరించి సంప్రదాయ వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి ఆయన కృషి చేశారు. ఆలయ కొండపైకి ఆటోలకు అనుమతి కల్పించడం ద్వారా 300 మంది ఆటో కార్మికుల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించారు. భక్తులకు సౌకర్యం, కార్మికులకు జీవనోపాధి అనే రెండు లక్ష్యాలను ఒకేసారి నెరవేర్చిన నిర్ణయంగా ఇది ప్రశంసలు అందుకుంది..

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా సైకిల్ యాత్రలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకోవడం ఆయన ప్రజా చైతన్యానికి నిదర్శనంగా నిలిచింది. అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై ధైర్యంగా గళమెత్తే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులతో తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా తీసుకెళ్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నారు.

**సేవా కార్యక్రమాల్లోనూ ముందంజ**

కరోనా కాలం నుండి ఉచిత అంబులెన్స్ సేవలు కొనసాగిస్తూ పేద




కుటుంబాలకు అండగా నిలిచారు. మరణించిన కుటుంబాలకు బియ్యం పంపిణీ, ఆడబిడ్డల పెళ్లిళ్లకు వివాహ కానుకలు, విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందిస్తూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గాజ సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో ఆలేరు నియోజకవర్గాన్ని ముందంజలో నిలిపి బాధిత కుటుంబాలకు భరోసాగా నిలిచారు. ప్రతి రోజు ఇంటి వద్ద ప్రజాదర్బార్ నిర్వహిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా విని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. పల్లె నిద్రల నుంచి ప్రజా నాయకత్వం వరకు ఎమ్మెల్యేగా ఎన్నిక కాకముందే గిరిజన తాండాలు, ఎస్సీ కాలనీల్లో పల్లె నిద్రలు చేసి ప్రజల కష్టాలను తెలుసుకున్న బీర్ల అయిలయ్య గారు,ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఆ సమస్యలకు పరిష్కార మార్గాలు చూపిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రజలతో మమేకమై వారి అవసరాలను అర్థం చేసుకునే సేవా మనసు ఆయనను ఇతర నాయకుల కంటే ప్రత్యేకంగా నిలబెట్టింది. మదర్ డైయిరీకి పూర్వ వైభవం తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తూ... అభివృద్ధినే లక్ష్యంగా, ప్రజాసేవనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నాయకుడు శ్రీ బీర్ల అయిలయ్య. ప్రజల కష్టాల్లో తోడుగా నిలుస్తూ, గ్రామీణాభివృద్ధికి కృషి చేస్తూ, సంక్షేమం -- సేవ -- అభివృద్ధి అనే మూడు సూత్రాలతో ముందుకు సాగుతున్న ఆయన ఆలేరు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే నాయకుడిగా మారారు.ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ, అలాగే రాష్ట్ర ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు



# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలలు.. ఎంఈఓ ఛత్రు నాయక్

**గరిడేపల్లి, జూన్ 05(ప్రజా జ్యోతి):**

విద్యార్థులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలలను మంజూరు చేసినట్లు ఎంఈఓ ఛత్రు నాయక్ తెలిపారు.మండలానికి 10 ప్రీ ప్రైమరీ పాఠశాలలు ఎంపీపీఎస్ గరిడేపల్లి, గుండాల మిట్ట,కల్మల్ చెరువు, గానుగబండ,వెల్లిదండ, రాయిని గూడెం,కీతవారిగూడెం, పొనుగోడు,ఎంపీయుపిఎస్ సర్వారం,తాళ్ళ మల్కాపురం పాఠశాలలు ఎంపిక అయినట్లు తెలిపారు.ప్రీ – ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు పురుషులు,మహిళలు ఇద్దరూ దరఖాస్తు చేసుకోవచ్చని, ఆయా పోస్టులకు మాత్రం మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు.ప్రీ–ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ (10ం2) ఉత్తీర్ణతతో పాటు ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్ లేదా ప్రైమరీ టీచింగ్‌లో డిప్లొమా అర్హత ఉండాలని,ఆయా పోస్టుకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు.అభ్యర్థుల ఎంపికలో అదే గ్రామం,మండలం, జిల్లాకు చెందిన వారికి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు.అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్ వర్గాలకు వయో పరిమితిలో సడలింపులు వర్తిస్తాయని వివరించారు. ఎంపికైన వారికి ప్రీ–ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు నెలకు రూ.8,000, ఆయా పోస్టుకు రూ.6,000 గౌరవ వేతనం అందజేయనున్నట్లు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ జూన్ 6 నుంచి 10 వరకు జరుగుతుందని, జూన్ 11న దరఖాస్తుల పరిశీలన నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలు,ఆధార్ కార్డు,నివాస ధ్రువీకరణ పత్రాలతో సంబంధిత పాఠశాలలు లేదా మండల విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని మండల విద్యాధికారి ఛత్రు నాయక్ సూచించారు.చిన్నారుల్లో విద్యాపై ఆసక్తి పెంపొందించడంతో పాటు ఆధునిక బోధనా పద్ధతులు, ఆకర్షణీయమైన తరగతి గదులు, ఆటల ద్వారా నేర్పే విధానాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులోకి తీసుకువచ్చిన ట్లు తెలిపారు.పేద,మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ఉచితంగా నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల పై విశ్వాసం ఉంచి తమ పిల్లలను ప్రీ ప్రైమరీ తరగతుల్లో చేర్పించాలని కోరారు.



# ప్రీ ప్రైమరీ బోధనకు ఇన్స్ట్రక్టర్లు ఆయా పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ.... మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు

**అనంతగిరి జూన్ 05 (ప్రజాజ్యోతి) :**

మండల కేంద్రంలోని ప్రీ ప్రైమరీ బోధనకు ఇన్స్ట్రక్టర్లు మరియు ఆయా పోస్టులకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఈనెల ఆరవ తారీకు నుండి పదవ తారీకు వరకు స్వీకరించబడునని మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు తెలియజేశారు. మండల విద్యా వనరుల కేంద్రం అనంతగిరి లో కార్యాలయ వేళల్లో దరఖాస్తుతో పాటు స్టడీ కండక్ట్ సర్టిఫికెట్లు ,ఆధార్, విద్యార్హతల సర్టిఫికెట్లు అటెస్టెడ్ కాపీలు కూడా సమర్పించాలి.



ఇన్స్ట్రక్టర్ పోస్టుకు కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ లేదా తత్సమాన కోర్స్ ఎన్. సి.టి.ఇ లేదా యు జి సి సంస్థల గుర్తింపు ఉన్న ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది మరియు ఆయా పోస్టుకు కనీస విద్యార్హత ఏడవ తరగతి. ఆయా పోస్టుకు మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. ఇన్స్ట్రక్టర్ పోస్టుకు పురుష మరియు మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతగిరి మండలంలో వాయిల సింగారము, వెంకట్రాంపురం మరియు అమీనాబాద్ ప్రాథమిక పాఠశాలలకు ప్రీ ప్రైమరీ విద్య మంజూరి అయినది. దరఖాస్తు ఫారం కొరకు పైన తెలిపిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కానీ అనంతగిరి మండల విద్యా వనరుల కేంద్రంలో కానీ సంప్రదించగలరు.

# పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత

**– ప్రతి ఒక్కరూ వారి ప్రత్యేక రోజుల్లో మొక్కలు నాటాలి**
**– చైర్‌పర్సన్ మానస స్వర్ణ,సుమన్ పిలుపు**
**– ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం**
**– మొక్కలు నాటిన చైర్‌పర్సన్,కమిషనర్**

**నాగార్జునసాగర్ జూన్ 5 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక--99 రోజుల కార్యాచరణ లో భాగంగా నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నందికొండ మున్సిపల్ పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు,ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మానస స్వర్ణ సుమన్, మున్సిపల్ కమిషనర్,సైదులు,కౌన్సిల్ సభ్యులతో పార్క్‌లో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మానస స్వర్ణ సుమన్ మాట్లాడుతూ,పర్యావ రణాన్ని కాపాడుకోవడం అనేది కేవలం ప్రభుత్వం లేదా అధికారుల బాధ్యత మాత్రమే కాదని,ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు.నందికొండ పట్టణ ప్రజలందరూ తమ ఇళ్లలో కనీసం ఒక మొక్కనైనా నాటి,దానిని బాధ్యతగా సంరక్షించాలని పిలుపునిచ్చారు.ప్రతి వ్యక్తి తమ జీవితంలో పుట్టినరోజులు,వివాహ వేడుకలు వంటి ప్రత్యేక రోజులను ఎంపిక చేసుకొని,ఆ రోజున జ్ఞాపకంగా ఒక మొక్కను నాటి ప్రకృతి సంరక్షణకు తోడ్పడాలని కోరారు,అనంతరం మున్సిపల్ కమిషనర్ సైదులు మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లే ప్రాణాధారమని కొనియాడారు,చెట్లు మనకు అవసరమైన ప్రాణవాయువును (ఆక్సిజన్) అందించడమే కాకుండా వాయు కాలుష్యాన్ని అదుపు చేస్తాయని, పేర్కొన్నారు అలాగే,రాబోయే తరాలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తి స్వచ్ఛమైన, హరిత వాతావరణమేనని,అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు ఈర్ల రామకృష్ణ,పగడాల నాగరాజు,రాజగోపాల్ రెడ్డి,రఘువీర్ బిన్నీ,బాబు రావు,చందూలాల్,జానకి వెంకటేష్,రమణ సైదులు,కో–ఆప్షన్ సభ్యులు నిమ్మల ఇందిర,ముజీబ్,వార్డ్ ఆఫీసర్స్,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ బాలాజీ,బిల్ కలెక్టర్లు,కంప్యూటర్ ఆపరేటర్ మహేష్ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








# మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తా

## మత్స్య సహకార సంఘం చైర్మన్‌గా బాణోతు సైదులు నాయక్ ప్రమాణ స్వీకారం

**గరిడేపల్లి,జూన్ 05(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండలం తాళ్ళమల్కాపురం గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్‌గా బాణోతు సైదులు నాయక్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారి ఎం.అమరేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాని కి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సైదులు నాయక్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



# మహమ్మద్ కైరున్ బి మృతి బాధాకరం.



**నడిగూడెం, జూన్ 5, ప్రజా జ్యోతి:**

కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్. మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ఎండి అఫ్జల్, ఉపాధ్యాయులు ఎండి మౌలానా మాతృమూర్తి కైరున్ భీ మృతి బాధాకరమని కోదాడ మాజీ శాసనసభ్యులు బోల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నివాస గృహంలో కైరున్ బి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యుల ను ఓదార్చారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో, మాజీ సర్పంచ్ దున్న సుధాకర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీను, టిఆర్ఎస్ గ్రామ శాఖ కార్యదర్శి కాసాని సతీష్, ఉద్యమకారుడు అనంతుల మహేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్కే జలీల్, మహమ్మద్ రఫీ, జానీ మియా, షేక్ నజీర్, మౌలానా, దున్నా రవి, మండవ అనిల్, ఎల్లయ్య, తదితరులు నివాళులర్పించారు.

# సాయిలు మృతి బాధాకరం .

## ఏఎంసీ చైర్పర్సన్ తిరుపతమ్మ సుధీర్.

**నడిగూడెం, జూన్ 5 ,ప్రజా జ్యోతి:**

నడిగూడెం గ్రామానికి చెందిన కుంభం సాయిలు అకాల మరణం చెందటం బాధాకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మృతుడు సాయిలు నివాసంలో ఆయన పార్టీవ దేహానికి పూల మాలలేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించే ఓదార్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయిలు కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. నివాళులు



అర్పించిన వారి లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్,వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్, షేక్ నాజీయా రయాజ్, నాయకులు గుంజా శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# డెల్టా హై స్కూల్ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది: ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

## వలిగొండలో నూతన డెల్టా హై స్కూల్ ప్రారంభం

**వలిగొండ జూన్ 05(ప్రజా జ్యోతి న్యూస్)**

వలిగొండ మండల కేంద్రంలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన డెల్టా హై స్కూల్ విద్యార్థులు విద్యలో రాణించేందుకు ఎంతో



దోహదపడుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం నూతనంగా నిర్మించిన డెల్టా హై స్కూల్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ప్రొజెక్టర్ల సహాయంతో బోధించే పాఠాలు విద్యార్థులకు సులభంగా



అర్థమయ్యేలా ఉంటాయని తెలిపారు.ఇప్పటికే ఈ పాఠశాలలో చదివిన పలువురు విద్యార్థులు వైద్యులు, ఇంజినీర్లు, విదేశాల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడటం పాఠశాల నాణ్యమైన విద్యకు నిదర్శనమని పేర్కొన్నారు. గత 17 సంవత్సరాలుగా పాఠశాలను విజయవంతంగా నిర్వహిస్తున్న యాజమాన్య ప్రతినిధి పబ్బు దయాకర్‌ను ఎమ్మెల్యే అభినందించారు. భవిష్యత్తులో కూడా పాఠశాల మరింత అభివృద్ధి చెంది, విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల యాజమాన్యం మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# "పెళ్లి వేడుకలో పచ్చని సంకల్పం... మొక్క నాటడంతో కొత్త జీవితానికి ఆరంభం." రాపోలు నవీన్ కుమార్

**పాలకవీడు, జూన్ 5(ప్రజా జ్యోతి ):**

స్థానిక పాలకవీడు మండల పరిధిలోనీ మూసి ఒడ్డు సింగారం గ్రామానికి చెందిన షేక్ జుబేర్ ఆశ వివాహ మహోత్సవ సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు వివాహ బంధం తో ఒక్కటైతున్న నూతన జంట తో బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మొక్క నీ నాటించండం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ వివాహ



బంధానికి గుర్తుగా భవిష్యత్ తరాల కోసం ఒక మొక్క నాటడం చాలా సంతోషకరం అని నూతన వధూవరుల చేతుల మీదుగా నాటిన మొక్క, ప్రేమతో పాటు పర్యావరణ పరిరక్షణకు నిదర్శనం అని విరిలాగానే ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడి భవిష్యత్తు తరాలకు పచ్చని బాటలు వేయాలని ఇంత మంచి కార్యక్రమంలో భాగస్తులైన్ నూతన జంటకి అభినందిస్తూ స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో రాం సైదులు పల్లెపంగు నాగరాజు కర్రీ సతీష్ రెడ్డి తకెళ్ళ నాగార్జున షేక్ సైదా షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు

# బడిబాటతో విద్య వెలుగు ప్రతి చిన్నారి బడిబాట పట్టాలి :మండల విద్యాధికారి శ్రీ ఆర్. నాగేశ్వర్ రావు

**మల్లేపల్లి, జూన్ 5, (ప్రజా జ్యోతి):**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి మండలంలోని కుర్రోని తండా గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీ ఆర్. నాగేశ్వర్ రావు గారు మాట్లాడుతూ, బడి ఈడు పిల్లలందరినీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని, ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు తదితర సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుజ్జి, ఉపసర్పంచ్ నాగరాజ్ నాయక్ గ్రామ కార్యదర్శి సంధ్య, వార్డు సభ్యులు ఉపాధ్యాయులు మల్లెల జనార్దన్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కృష్ణానది నీళ్లతో గుండ్ల పహాడ్ చెరువు నింపేందుకు రైతుల అభ్యర్థన..

## జోహార్ లిఫ్ట్ ఇరిగేషన్ డి.సి.3 నుండి వెసులుబాటు.. కాలువ తీసేందుకు రైతులు సహకరించాలి..



పాలకవీడు, జూన్ 5(ప్రజా జ్యోతి ):

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం పాలకీడు మండలం గుండ్ల పహాడ్ చెరువును కృష్ణ నీళ్లతో నింపేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని రైతుల అభ్యర్థన మేరకు శుక్రవారం డి ఈ నవికాంత్ ఇరిగేషన్ అధికారులతో కలిసి రైతుల అభ్యర్థనను పరిశీలించారు. జాన్ పహాడ్ జోహార్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా అలింగాపురం డి.సి.3 నుండి గుండ్ల పహాడ్ చెరువుకు నీళ్లు అందించవచ్చుని.కానీ కాలువ తీసేందుకు రైతులు సహకరించాలని అన్నారు. పాలకీడు మండలం మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్. గుండ్ల పహాడ్ ఉప సర్పంచ్ ఎండి వాజిద్. మాట్లాడుతూ. జాన్ పహాడ్ జోహార్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కృష్ణ నీళ్లతో గుండ్ల పహాడ్ చెరువు నింపితే ఐదు గ్రామాల రైతుల వ్యవసాయ భూములకు నీళ్లు ఉపయోగపడడమే కాకుండా గ్రౌండ్ వాటర్ పెరిగి గ్రామాల్లో ఉన్న బోర్లకు నీళ్లు అందుతాయని దీంతో తాగునీటి సమస్య కూడా తీరుతుందని ఇరిగేషన్ అధికారులకు వివరించారు. తక్షణమే రైతుల అభ్యర్థన మేరకు అధికారులు ప్రణాళికలు రూపొందించాలని అవసరమైతే త్వరగా పనులు ప్రారంభించేందుకు రైతుల పక్షాన తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీ కలుస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండలం పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాబు.మాలమంటి సత్యనారాయణ.జల నాగయ్య. అమరారపు ఇశ్రాయేలు. మౌలానా.షేక్ ఇస్మాయిల్, చోటేమియా,తదితర రెతులు పాల్గొన్నారు.

# పచ్చదనమే భావితరాలకు భద్రమైన భవిష్యత్..

**నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.**

**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించండి..**

**మొక్కలు భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్నిస్థాయి..**

**ఉష్ణోగ్రతలను తగ్గించేందుకు పచ్చదనాన్ని పెంపొందించాలి..**

**పౌరుడు కనీసం ఒక మొక్కను నాటాలి..**

**మున్సిపల్ కమిషనర్ బి.శరత్ చంద్ర**

నల్గొండ టౌన్ జూన్ 5,(ప్రజా జ్యోతి )

: ప్రపంచ పచ్చదనమే భావితరాలకు భద్రమైన భవిష్యత్ అని నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2026 సందర్భంగా నల్లగొండ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మన భవిష్యత్ కోసం వాతావరణం- ప్రకృతి ప్రేరణ అనే నినాదంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆవరణలో శుక్రవారం ఆమె మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ పర్యావరణ సమతుల్యకి, వాతావరణ మార్పుల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. పండ్ల చెట్ల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ప్రజలకు ఉపయోగకరమైన ఫలాలు అందడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహద పడుతుందన్నారు. నల్లగొండలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను తగ్గించేందుకు, పచ్చదనాన్ని పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో వృక్షారోపణ కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.మున్సిపల్ కమిషనర్ బచ్చలకూరి శరత్ చంద్ర మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణను ప్రజా ఉద్యమంగా మలచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పౌరుడు కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. నగరంలోని విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపుదల ద్వారా కాలుష్య రహిత, ఆరోగ్యవంతమైన నల్లగొండ నగర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ హకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



21వ డివిజన్ కార్పొరేటర్ ఇబ్రహీం మొహమ్మద్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.అశోక్, అసిస్టెంట్ ఇంజినీర్ అసీం బాబా, శానిక్టరీ సూపర్‌వైజర్ గడ్డం శ్రీనివాస్, వార్డు అధికారి సి.హెచ్.శృతి, హరితహారం సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది, ఇంజినీరింగ్ విభాగ పిబ్బంది, ఎన్ ఏసీ సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీ కుల గణన చేపట్టాలి .. ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

పెన్ పహాడ్ జూన్ 5 (ప్రజా జ్యోతి):

బీసీ కులగణన చేపట్టి జనాభా దామాషా పద్ధతిలో విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాల్లో వారికి రిజర్వేషన్లు కల్పించి వారి అభివృద్ధికి చేయూత అందించి ఆదుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు శుక్రవారం సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో సమగ్ర కుల గణన చేపట్టాలని,దేశ వ్యాపితంగా జరుగుతున్న జనగణన బీసీలను మరోసారి మోసం చేయడమేనని జనగణన పూర్తయ్యాకే డి లిమిటేషన్ ప్రక్రియచేపట్టాలని, చట్టసభల్లో బీసీలకు జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని త్వరలో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం ఉబలాట పడుతుందని అయితే మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ఉపకోట కల్పించాలని, సామాజిక రిజర్వేషన్లలో 50% పరిమతిని తొలగించాలని మరియు బీసీలపై ఉన్న క్రిమిలేరు ఎత్తివేసి బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరిగే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తరువాతే ఎన్నికలకు వెళ్లాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు తెలంగాణలో స్వాతంత్ర ఉద్యమంలోనూ ఆ తర్వాత జరిగిన ప్రపంచ ప్రక్రియ జరగ అసమాన త్యాగాలు చేసిన మహనీయుల పేర్లను ఈ జిల్లాలకు పెట్టాలని ముఖ్యంగా సూర్యాపేట జిల్లాకు బొమ్మగాని ధర్మబిక్షం పేరు పెట్టాలని శ్రీరాంసాగర్ రెండోదశ కాలువకు భీమిరెడ్డి నరసింహ.రెడ్డి పేరు పెట్టాలని నల్లగొండ జిల్లాలో ఉన్న ప్రభుత్వ పథకాలకు సర్వాయి పాపన్న గౌడ్ అలాగే యాదాద్రి జిల్లాకు సంబంధించిన ప్రభుత్వ పథకాలకు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతా చారి పేరు ఆయన డిమాండ్ చేశారు.



# గుండె పోటుతో మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం

## బిఆర్ఎస్ నియోజక వర్గ నాయకులు పిల్లుట్ల రఘు

పాలకవీడు, జూన్ 5(ప్రజా జ్యోతి ):

పాలకీడు మండలం బొత్తల పాలెం గ్రామంలోని పోలకట్ల గురవయ్య మే నెల 23వ తారీకు గుండెపోటుతో మరణించడం జరిగింది. హుజుర్నగర్ నియోజక వర్గం ప్రజలకు ఏ కష్టం వచ్చినా నన్నున్నాను అంటూ ముందుండే హుజుర్నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు శుక్రవారం రోజున బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఇద్దరు ఆడపిల్లలు భవిష్యత్తు అవసరాల కోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పేరుమల్ల సతీష్, గంగరాజు, మహేష్, అంజి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలు కురుస్తాయన్న ఆశతో విత్తుతున్న పత్తి గింజలు

**వర్షాలు కురియకుంటే.. విత్తనాలు మట్టి పాలు**

**బలమైన రోహిణి కార్తెని విత్తుతున్న రైతులు**

**ఎల్నీనో ప్రభావంతో వర్షాలు ఆలస్యం**

**పప్పు, నూనె గింజల పంటలను పండించాలి**

**వ్యవసాయ అధికారిని పూజ**

**సంస్థాన్ నారాయణపురం,**

జూన్ 05, (ప్రజాజ్యోతి) : బలమైన రోహిణి కార్తె లో విత్తనాలు నాటితే మొక్కలు ఏపుగా పెరిగి పంట దిగుబడి ఎక్కువగా వస్తుందని ఆశతో రైతులు పత్తి విత్తనాలను అరకొర వర్షానికే నాటుతుండడం విశేషం. ఈ కార్తెలో విత్తనాలు నాటితే వర్షం పడిన వెంటనే మొక్కలు బలంగా పెరిగి రోగాలను చీడపీడలను తట్టుకొని ఏపుగా పెరుగుతుందని, పంట దిగుబడి అధికంగా వస్తుందని రైతన్నలు ఆశతో విత్తనాలు విత్తుతున్నట్లు వివరిస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో గుజ్జ, మల్లారెడ్డిగూడెం, సర్వేల్, లింగం వారి గూడెం, పుట్టపాక, దేవి రెడ్డి గూడెం, కోతులాపురం, కొత్తగూడెం, అల్లం దేవి చెరువు, చిమిర్యాల గ్రామాలతో పాటు పలు హామ్లెట్ గ్రామాలలో సుమారు 30 వేల ఎకరాల వరకు పత్తిని పండిస్తుంటారు. మండలంలో ఎక్కువగా నల్ల ఎర్ర రేగడి భూములు అధికంగా ఉంటాయి. మిగతా గ్రామాలలో ఎర్ర నేలలు, దుబ్బ నేలలు, సాధారణ నేలలతో పాటు వరి పంటకు అనువుగా ఎక్కువగా ఉంటాయి. ఈ భూములను మండువేసవిలోనే రైతన్నలు చదును చేసి దుక్కులు దున్ని విత్తనాలు నాటడానికి అణువుగా సిద్ధం చేశారు. రోహిణి కార్తె లో తక్కువ వర్షాలు కురిసినా రైతులు కూలీలు పత్తి విత్తనాలను నాటుతుంటారు. కొందరు రైతులు కొంత విత్తనాలు నాటి మరికొంత నేలను ఆరుద్ర కార్తి వరకు వేచి చూస్తూ నాట్లకు సిద్ధం చేస్తుంటారు. ఒక్కొక్క సమయంలో ముందు నాటిన విత్తనాలకు పంటల దిగుబడి ఎక్కువ రాకుండా ఆలస్యంగా నాటిన విత్తనాలకే మొక్కలు ఏపుగా పెరిగి దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నది రైతుల వాదన. గత నాలుగు రోజులుగా వాతావరణం లో మార్పులు సంభవించి సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా అక్కడక్కడ అరకొర వర్షపాతాలు నమోదయ్యాయి. దీనితో రైతన్నలు ఆశతో పత్తి విత్తనాలను గత రెండు మూడు రోజులుగా నాటడం మొదలుపెట్టారు. ఈ విత్తనాలు నాటిన రెండు మూడు రోజులలో మళ్ళీ వర్షాలు కురిస్తే రైతన్నలు ఆశించిన విధంగా మొలకెత్తి మొక్కలు పెరిగే అవకాశాలు ఉంటాయి. లేదంటే నాటిన విత్తనాలు మట్టిపాలై రైతులు నష్టపోయే అవకాశాలు ఉంటాయి. సరియైన వర్షాలు కురిసి మొక్కలు మొలకెత్తి ఏపుగా పెరగడం, క్రిమి కీటకాల నుంచి తట్టుకొని పంటలు పండించడం వరకు రైతులు కత్తిమీది సాముల వ్యవసాయాన్ని చేస్తుంటారు. పండిన పంటను రైతులు అమ్ముకోవడం మరో సమస్య గా మారిపోతున్నది.

**పెరిగిన పెట్టుబడులు**

గతంతో పోలిస్తే వ్యవసాయ రంగంలో పెనుమార్పు సంభవిస్తున్నాయి. పెట్టుబడులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదని రైతులు వాపోతున్నారు. ఎకరాకు 25 నుంచి 30 వేల వరకు పెట్టుబడుల ఖర్చు వస్తుందని రైతులు వివరిస్తున్నారు. ఈ సంవత్సరం అమెరికా ఇరాన్ యుద్ధాల వలన డీజిల్ పెట్రోల్ గ్యాస్ పెరగడం వల్ల దాని ప్రభావం ఇతర వస్తువుల పై పడిందని, దీనితో ట్రాక్టర్ ఖర్చులు, విత్తనాల ధరలు, కూలీల రేట్లు అధికమైనట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పత్తి విత్తనాలు, దుక్కులు దున్నడం, విత్తనాలు నాటడం వంటి కూలీ రేట్లు కూడా ఆందోళన కలిగిస్తున్నట్లు తెలిపారు. వర్షాలు కురిసి విత్తనాలు సకాలంలో మొలిస్తే కొంత ఖర్చులో వెసులుబాటు ఉంటుందని, ప్రస్తుతం వస్తున్న ఎకరా 30 వేల ఖర్చుకు ఐదు నుంచి పదివేల ఖర్చు అదనంగా అవుతుందని రైతులు వాపోతున్నారు.

**ఎల్నినో ప్రభావం.. వర్షాలు ఆలస్యం వ్యవసాయాధికారిణి పూజ**

ఈ సంవత్సరం ఎల్ఈనో ప్రభావం వలన వర్షాలు జూన్ రెండో వారంలో వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారని మండల వ్యవసాయాధికారిని పూజా వివరించారు. రైతులు తొందరపడి అరకొర వర్షానికి విత్తనాలు నాటడం వలన అవి సరిగ్గా మొలవక మళ్లీమళ్లీ విత్తనాలు నాటాల్సి వస్తుందని వివరించారు. కనీసం ఫీట్ ఉన్నారా భూమి తడిస్తేనే మొక్కకు ఇబ్బంది ఉండదని తెలిపారు. అలాగే రైతులు పత్తి విత్తనాలు కాకుండా పప్పు దినుసులు నూనె గింజల వైపు ఆలోచించాలని కోరారు. ఎప్పుడూ పత్తి విత్తనాలు కాకుండా పప్పు దినుసులైన కంది పెసర మినుము నూనె గింజల పంటలైన పొద్దుతిరుగుడు నువ్వులు వేరుశనగ వంటి పంటలను పండించడం వలన రైతులకు లాభాలు వస్తాయన్నారు.





# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్.

**నల్గొండ జూన్ 05(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో మిగిలి ఉన్న అన్ని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన నల్గొండ లోని గొల్లగూడ డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయాన్ని పరిశీలించారు. గొల్లగూడ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అద్దాలు, ఎలక్ట్రికల్ వైరింగ్, విండోలు, వాటర్ ట్యాంకులు, నీటి ట్యాపులు, లైటింగ్, తలుపులు, బాత్రూములు, టాయిలెట్లు, కిచెన్ గదులు, తదితర పనులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే గృహ సముదాయం మొత్తాన్ని శుభ్రపరచి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేశారు. లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని, జిమ్, పార్కులు, బస్తీ దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రం, జిరాక్స్ సెంటర్, మీ సేవా కేంద్రం, మెడికల్ షాప్, కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీ రాజ్ కుమార్ ఆదేశించారు. అదేవిధంగా లే అవుట్ బోర్డులు, దిశా నిర్దేశిక సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. గృహ సముదాయం పరిసర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు, వైకుంఠధామం, క్రీడా మైదానం వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం మాత్రమే కాకుండా, నివాసితులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఒకేచోట అందుబాటులో ఉండేలా సమగ్ర ప్రణాళికతో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వసతులు



కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. జిల్లా గృహ నిర్మాణ పీడి రాజ్ కుమార్, పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్, కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర, కాంట్రాక్టర్ సైదిరెడ్డి, సంబంధిత అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# ఎన్ ఎం. ఎం. ఎస్. కు ముగ్గురు విద్యార్థుల ఎంపిక







రాజాపేట జూన్ 5 (ప్రజా జ్యోతి )

రాజాపేట మండలం రఘునాథపురం సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ పాఠశాల నుండి ఎన్.ఎం. ఎం. ఎస్ కు ముగ్గురు ఎవిద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ వివరాలు తెలిపారు. ముగ్గురు విద్యార్థులు నవంబర్ 2025 లో నిర్వహించిన ఎన్. ఎం. ఎం. ఎస్. రాత పరీక్షలో ప్రతిభ చాటుకుని ఎన్ ఎం. ఎం. ఎస్.స్కాలర్షిప్ కు ఎంపికైనారు, 2025 - 26 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతూ పాఠశాల నుండి భోగ ప్రసన్న,కొంగరి దేవి శ్రీ ,శెట్టి జస్వంత్ లు ,ఎంపికైనారని పేర్కొన్నారు , మేధా చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహించిన ప్రతిభాపరీక్షలో పదవ తరగతి పూర్తి చేసిన ఇద్దరు విద్యార్థులు వారి ప్రతిభను ప్రదర్శించారని, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే.మనోజ్ కుమార్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థులకు మంచి శిక్ష ణ, మరియు విద్యార్థుల క్రమశిక్షణ గల కృషి ,ఉపాధ్యాయుల అంకితభావ పరిశీలన వలన, ఎంఈఓ చందా రమేష్ ప్రోత్సాహం వల్ల ఈ ఫలితాలు లభించాయని హర్షంవ్యక్తం చేస్తూ ఎంపికైన విద్యార్థులను అభినందించారు.ఈ క్రమంలో జిల్లా స్థాయిలోనే తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభను చూపడం సంతోషదాయకమైన విషయమని పేర్కొంటూ ఎంపికైన విద్యార్థులను గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ అభినందించారు ,ఈ నేపథ్యంలో గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# చర్లగౌరారం లో బాలపంచాయతీ అవగాహన కార్యక్రమం..

నల్గొండ జూన్ 5, (ప్రజా జ్యోతి )

నల్గొండ జిల్లా కనగల్ మండలంలోని చర్లగౌరారం గ్రామంలో బాలలలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందించే లక్ష్యంతో బాల పంచాయతీ నూతన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అభిలాష బిష్ట్, చంద్రశేఖర్, శరత్ చంద్ర పవార్ హాజరుకానున్నారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు కూడా కార్యక్రమంలో పాల్గొననున్నారు.

గ్రామీణ ప్రాంతాల పిల్లల్లో నాయకత్వ నైపుణ్యాలు, నిర్ణయాధికారం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. బాలల హక్కులు, బాధ్యతలు, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి అవసరమైన అంశాలపై వారికి అవగాహన కల్పించనున్నారు.

బాల పంచాయతీ ద్వారా పిల్లలకు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచే అవకాశం కల్పించడంతో పాటు గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, విద్యా ప్రాధాన్యత వంటి అంశాలపై చర్చలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమం బాలలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా, నాయకులుగా తీర్చిదిద్దడంలో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వం వ్యవసా కార్మికులందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి

రాజాపేట జూన్ 5 (ప్రజా జ్యోతి )





ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని వేసవి కార్మిక సంఘం కి 12 వేల ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పౌల్ డిమాండ్ చేశారు శుక్రవారం రాజపేట మండలంలోని కుర్రారం గ్రామంలో ఉపాధి కూలీల సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీలు వంద రోజులు పూర్తయిన వ్యవసాయ కార్మిక కుటుంబానికి సంవత్సరానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12000 ఇస్తానని చెప్పిన అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలుగా వస్తున్న అమలు చేయలేదని వెంటనే అరత కలిగిన వ్యవసాయ కుటుంబానికి అన్నిటికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేయాలని కోరారు ప్రతి కుటుంబానికి ఆహార భద్రత కార్డు ఇచ్చి 16 రకాల నిత్యవసర సరుకులను అందించాలన్నారు వైఎస్ఆర్ కార్మిక కుటుంబానికి ఉచిత బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని కార్మిక వర్గ లపై యుద్ధాన్ని మొదలుపెట్టిందన్నారు లేబర్ కోర్సును తెచ్చి శ్రామికుల మెడలకు బిగించినా ఉరితాళ్లే అని ఎన్నికలవేళ మాయమాటలతో ప్రజలను వంచించిన పాలకులు గద్దెనెక్కిన వెంటనే కార్పొరేట్ శక్తుల పాదాల చెంత కార్మిక హక్కులను తాకట్టు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు సామాజిక భద్రతా వంటి హక్కులను మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఉత్పత్తి వర్గాలపై సాగిస్తున్న ఈ పైశాచిక దాడిని సహించేది లేదని హెచ్చరించారు వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీస్తూ గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీని ఈ ప్రభుత్వం ఉరితీస్తుందని మండిపడ్డారు భూమి కూలీ బతుకు బరువు కోసం పోరాడుతున్న పేదల హక్కులను హరించే ఏ చట్టం అయినా కార్మికులంతా తిప్పి కొట్టాలని అన్నారు చరిత్రలో పాలకులు హక్కులను ఉచితంగా ఇవ్వలేదని ఐక్య పోరాటాల ద్వారా తిరుగుబాటు చేస్తే వాటిని సాధించుకున్నారని నేడు మరోసారి ఆ చరిత్ర అవసరం వచ్చిందని డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరను విపరీతంగా పెంచడంతో నిత్యవసర వస్తువులు ధరలు పర్యాయన్నారు వాటి ఫలితంగా సామానుని పై భారాలు మోపబడుతున్నాయని అన్నారు వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కట్ట రవికుమార్ అధ్యక్షులు గంధ మల్ల రాజయ్య గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మధులత,వల్లూరి జగన్,రాజశేఖర్,బిక్షపతి బాలయ్య,ఐలయ్య భారతమ్మ,బలమని చిట్యాల భారతమ్మ , వాణి వైష్ణవి కొంగరి రవ్య మేడే శైలజ కత్తుల అంజిరెడ్డి, మంజుల తదితరులు పాల్గొన్నారు

# మల్లగూడెం రోడ్డు రెండున్నర నెలలు కావస్తున్న పూర్తికాని రోడ్డు.

## కంకర వేశారు..... నిర్లక్ష్యం చేస్తున్నారు... విద్యార్థులకు, ప్రాణ సంకటంగా ప్రయాణం....

రాజపేట జూన్ 5 (ప్రజా జ్యోతి )

రాజాపేట మండలం మల్ల గూడెం గ్రామానికి బీటీ రోడ్డు ఏర్పాటు చేస్తామని హడావుడి చేసిన అధికారులు కంకర వేసి రెండున్నర నెలలు కావస్తున్నా పట్టించుకోవడం లేదు. దీంతో మల్ల గూడెం గ్రామంలోని విద్యార్థులు గ్రామస్తులు, రైతులు మహిళలు వర్తక వ్యాపారులు నిత్యం ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. రెండున్నర నెలల క్రితం రోడ్డు వేస్తామని ఆర్ అండ్ బి అధికారులు కంకర పరిచారు. మరుసటి రోజు నుండి అటువైపు కూడా కన్నెత్తి చూడకుండా ఫోన్ కూడా మాట్లాడకుండా అలసత్వం వహించడంతో రోడ్డు ఏర్పాటు కంకర వరకు పరిమితమైంది. గ్రామానికి వచ్చే స్కూల్ బస్సులు రావడం లేదు. పాముకుంట మధిర గ్రామం కాషగూడెం నుండి మల్ల గూడెం గ్రామానికి మూడు కిలోమీటర్లు దూరం ఉండగా గత ప్రభుత్వ హయాంలో రెండు కిలోమీటర్లు కంకరపరిచి మట్టి పోసి రోలింగ్ చేశారు. మిగిలిన కిలోమీటర్ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో బీటీ రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయగా అధికారులు కంకరపరిచారు. పూర్తి బీటీ రోడ్డు ఏర్పాటు జరుగుతుందని ఎంతో ఆశగా సంతోషపడ్డ మల్లగూడెం గ్రామస్తులకు మరిన్ని కష్టాలు ఎదురయ్యాయి. కిలోమీటర్ వేసిన కంకర వల్ల ప్రయాణం సంకటంగా మారడంతో గ్రామస్తులు అష్ట కష్టాలు పడుతున్నారు. విద్యార్థులకు గత ఏడాది విద్యా సంవత్సరం ముగింపు సమయంలో పాఠశాలకు వెళ్లేందుకు అవస్థలు పడ్డారు. విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా రోడ్డు గురించి ఆలోచించినా విద్యార్థులు భయపడుతున్నారు. పాఠశాలకు వెళ్ళమని తల్లిదండ్రులకు చెబుతున్నారు. మల్లగూడెం రోడ్డు పరిస్థితిపై అధికారులు స్పందించి రోడ్డు ఏర్పాటు తొందరగా చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# రాజాపేట మహిళా సమాఖ్యకు ఆర్టీసీ బస్సు మంజూరు

### మహిళల ఆర్థిక స్వావలంబనకు మరో ముందడుగు

### మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం

రాజాపేట, జూన్ 5: (ప్రజా జ్యోతి )మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా రాజాపేట మహిళా సమాఖ్యకు ఆర్టీసీ బస్సు మంజూరు కావడం పట్ల మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ బస్సు మహిళల ఆర్థికాభివృద్ధికి, ఉపాధి అవకాశాల పెంపునకు ఎంతగానో దోహదపడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను స్వయం సమృద్ధి దిశగా నడిపించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోంది. అందులో భాగంగా మహిళా సంఘాలకు ఆదాయ వనరులు కల్పించే లక్ష్యంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ బాధ్యతలను అప్పగించే కార్యక్రమం చేపట్టింది. ఈ క్రమంలో రాజాపేట మహిళా సమాఖ్యకు బస్సు మంజూరు కావడం మహిళా సంఘాలకు నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ బస్సు ద్వారా వచ్చే ఆదాయం మహిళా సంఘాల ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించనుంది. మహిళలు తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు సంఘాల అభివృద్ధికి కూడా తోడ్పడే అవకాశం లభించనుంది. ముఖ్యంగా గ్రామీణ మహిళలకు ఉపాధి, ఆర్థిక భద్రత కల్పించడంలో ఈ కార్యక్రమం మైలురాయిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.మహిళా సమాఖ్య సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్ణయం మహిళల సాధికారతకు నిదర్శనమన్నారు. బస్సు మంజూరుతో మహిళా సంఘాలపై ఉన్న నమ్మకం మరింత పెరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమాఖ్యను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.రాజాపేట మండలంలోని మహిళా సంఘాలు గత కొంతకాలంగా పొదుపు, రుణాల నిర్వహణతో పాటు పలు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నాయి. ఇప్పుడు ఆర్టీసీ బస్సు నిర్వహణ బాధ్యతలు రావడంతో ఆదాయ మార్గాలు మరింత విస్తరించనున్నాయి. దీనివల్ల మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి కూడా బలపడే అవకాశం ఉంది.ఈ సందర్భంగా మహిళా సమాఖ్య నాయకులు ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళల సంక్షేమం కోసం మరిన్ని అవకాశాలు




కల్పించాలని కోరారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. "మహిళ బలపడితే కుటుంబం బలపడుతుంది... కుటుంబం బలపడితే సమాజం అభివృద్ధి చెందుతుంది" అనే లక్ష్యంతో మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడుతున్న ఈ బస్సు రాజాపేట మహిళా సమాఖ్యకు కొత్త ఆశలు, అవకాశాలను తీసుకురానుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# జర్నలిస్టు పిల్లలకు ప్రవేట్ పాఠశాలలో ఫీజు రాయితి ఇవ్వాలి..

### టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి

### జిల్లాలోని జర్నలిస్టు పిల్లలకు 75% ఫీజు రాయితీని కల్పించాలి..

### టి యు డబ్ల్యూ జె, ఐజేయు, ఆధ్వర్యంలో... డిఈఓ సుశీందర్రావు కు వినతిపత్రం అందజేత..

**నల్గొండ జూన్ 5,(ప్రజా జ్యోతి ):**

జిల్లాలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజుల్లో రాయితీ ఇవ్వాలని టి యు డబ్ల్యూ జె, ఐజేయు జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టు పిల్లలకు ప్రవేట్ పాఠశాలలో ఫీజు రాయితి ఇవ్వాలని కోరుతూ టి యు డబ్ల్యూ జె,ఐజేయు, ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖఅధికారి సుశీందర్రావు రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేయుచున్న జర్నలిస్టు పిల్లలు వివిధ ప్రవేట్ పాఠశాలలో చదువుతున్నారని ప్రవేటు పాఠశాలలో వేలాది రూపాయలు ఫీజులు చెల్లించాల్సి ఉండటంతో ఆ ఫీజులను చెల్లించలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం వారు ఫీజులు చెల్లించాలని వత్తిడి చేయడంతో కొందరు విద్యార్థిని విద్యార్థులు ఫీజులు చెల్లించలేక మధ్యలోనే విద్యను మధ్యలోనే నిలిపి వేస్తున్నారని అన్నారు.జర్నలిస్టు కుటుంబంలోని ఒకరికి పూర్తి రాయితిని, ఇంకొకరికి 50%, మరొకరి 30% రాయితీని ఇతర జిల్లాలో కల్పించడం జరుగుచున్నదని జిల్లాలోని జర్నలిస్టు పిల్లలకు 75% ఫీజు రాయితీని కల్పించాలని కోరారు. అదేవిధంగా వెంటనే ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలకు తగిన ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. డీఈఓ కు వినతిపత్రం అందజేసిన వారిలో ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు పరమేష్ , సంఘం నాయకులు మాదరి యాదగిరి, ఎర్రెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు అబ్బోజు మదనాచారి, గౌరవ అధ్యక్షులు గంగాధర వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ , కోశాధికారి పొట్టుముత్తు అశోక్, జర్నలిస్టులు వంగాల శ్రీనివాసరెడ్డి, తెల్గమళ్ల దశరథ, ఎండి సయ్యద్,





ఉయ్యాల లింగయ్య, బోగరి రామకృష్ణ, డిఎస్ యాదవ్,దొటి శ్రీనివాస్, సోమచంద్రశేఖర్ , వుర రమేష్ , ఎస్ రాంప్రసాద్ , టి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# లారీల కొరత ఉండకూడదు

### మండల తాసిల్దార్ ఆంజనేయులు

**ఆలేరు జూన్ 5 ప్రజా జ్యోతి**

వడ్ల కొనుగోలు కేంద్రాలలో లారీల కొరత ఉండకూడదని ఆలేరు తాసిల్దార్ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో హైవే పై మూడవరోజు లారీల కొరత ఉండకుండా చూసి కొలనుపాకకు మూడు రాఘవపురం కు ఒకటి కొల్లూరు సెంటర్ లకు ఒక లారీ చొప్పున పంపియడంతో రైతుల సమస్య తీరింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పూర్ణచంద్రరావు జిపిఓ నరసింహారెడ్డి రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చాడ సబ్‌స్టేషన్‌లో నూతన బ్రేకర్ల ప్రారంభం

**ఆలేరు, జూన్ 5 (ప్రజా జ్యోతి):**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల పరిధిలోని చాడ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరిచేందుకు, సాంకేతిక సమస్యలను అధిగమించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ బ్రేకర్లను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. డి ఇ ఈ సంఘం వెంకటేశ్వర్లు, ఏ డీ ఏ పీరియా నాయక్ పర్యవేక్షణలో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ?ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. చాడ పరిసర ప్రాంతాల పరిధిలో వినియోగదారులకు, రైతులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా ఈ నూతన బ్రేకర్లను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.? ఇకపై చాడ, పరిసర గ్రామాలలో లో-వోల్టేజ్ సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని, వ్యవసాయానికి, గృహ అవసరాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందుతుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులకు, కాంట్రాక్టర్‌కు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సిబ్బంది, మోటకొండూర్ సెక్షన్ ఏఈ సృజన్ కుమార్, కాంట్రాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి, చాడ గ్రామ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, వార్డు సభ్యులు ఈర్ల మైసయ్య, బొడ్డుపల్లి వెంకన్న, సొప్పరి ఎల్లెందర్, పబ్బతి జయంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు

### ముందుకు రావాలి..
### వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి
### ప్రజలందరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి..
### మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత..
### 12వ డివిజన్ కార్పొరేటర్ మామిడి కార్తీక్.

**నల్గొండ టౌన్ జూన్ 5, (ప్రజా జ్యోతి ):**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నేడు సేవా భారతి ఆధ్వర్యంలో నల్గొండ జేబీఎస్ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్గొండ వన్ టౌన్ సి ఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో గుట్ట ప్రాంతంలో సీడ్ బాల్స్ ను విసిరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువతతో పాటు ప్రజలందరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భావితరాలకు



ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.స్థానిక కార్పొరేటర్ మామిడి కార్తీక్ మాట్లాడుతూ.. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. సేవా భారతి జిల్లా అధ్యక్షులు శ్రీ శిరీష్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు సేవా భారతి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, జిల్లా వ్యాప్తంగా మొక్కల పెంపకం కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి కార్యకర్తలు భీమనపల్లి శ్రీకాంత్, రాజు, సందీప్, గణేష్, సునీత, ఎలేందర్ తదితరులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# లోక్‌సభకు మమతా బెనర్జీ ..

### బహరాంపూర్ నుంచి పోటీకి యోచన

**కోల్‌కతా:**

తృణమూల్ కాంగ్రెస్ కు లోక్‌సభలోనూ అసమ్మతి పెరుగుతున్న సంకేతాలు వెలువడుతుండటంపై ఆ పార్టీ సుప్రీం మమతా బెనర్జీ పార్లమెంటు దిగువ సభకు పోటీ చేసే ఆలోచనలో ఉన్నారని తెలుస్తోంది. ఇటీవల జరిగిన పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేతిలో టీఎంసీ ఓటమి పాలై అధికారం కోల్పోయింది. 80 సీట్లు గెలుచుకుని ప్రతిపక్షానికే పరిమితమైంది. ఈ నేపథ్యంలో లోక్‌సభకు పోటీ చేసే ఆలోచనలో మమతాబెనర్జీ ఉన్నట్టు పార్టీ వర్గాల సమాచారం. బహరాంపూర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి మమతా బెనర్జీ పోటీ చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ నియోజకవర్గానికి ప్రస్తుతం టీఎంసీ ఎంపీ యూసఫ్ పఠాన్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయనను రాజీనామా చేసి మమత పోటీకి మార్గం సుగమం చేయాలని కోరనున్నట్టు తెలుస్తోంది. 2011 ప్రపంచ కప్ విన్నింగ్ స్క్వాడ్‌లో ఒకరైన భారత మాజీ క్రికెటర్ పఠాన్ 2024 పార్లమెంటు ఎన్నికల్లో బహరాంపూర్ నుంచి గెలిచారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత అధీర్ రంజన్ చౌదరిపై 85,000 ఓట్ల ఆధిక్యంతో పఠాన్ గెలుపొందారు.

**ఆరుసార్లు ఎంపీ**

మమతా బెనర్జీ గతంలోనూ లోక్‌సభ సభ్యురాలిగా ఉన్నారు. కోల్‌కతా సౌత్ నుంచి ఆరుసార్లు ఎంపీగా గెలిచారు. అయితే తొలి ఎన్నిక మాత్రం జాదవ్‌పూర్ నియోజకవర్గం నుంచి సీపీఐ అగ్రనేత సోమనాథ్ ఛటర్జీపై పోటీ చేసి గెలుపొందారు. 2011లో బెంగాల్ అసెంబ్లీకి వెళ్లేంతవరకూ లోక్‌సభ సభ్యురాలిగానే ఆమె ఉన్నారు. ఆ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ ఘనవిజయం సాధించింది. కాగా, ఇటీవల కాలంలో పార్టీ నాయకత్వం పనితీరుపై లోక్‌సభ టీఎంసీ సీనియర్ ఎంపీల్లో అసమ్మతి తలెత్తింది. కొందరు పార్టీ వీడే ఆలోచనలో ఉన్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. మమతకు సన్నిహితురాలిగా పేరున్న పార్టీ సీనియర్ ఎంపీ కాకోలి ఘోష్ దస్తిదార్ బహిరంగంగానే ఇటీవల తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. బరాసత్ నుంచి నాలుగు సార్లు ఎంపీగా ఉన్న ఆమె లోక్‌సభలో తనపై అనుచితంగా మాట్లాడుతున్నారంటూ టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీపై లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు ఫిర్యాదు చేశారు. పార్టీ పనితీరును ప్రశ్నించిన సీనియర్ ఎంపీల్లో సుఖేందు శేఖర్ రాయ్, శాంతను సేన్ సైతం ఉన్నారు.

**అసెంబ్లీలోనూ రెబల్స్ బెడద**

ఇప్పటికే పశ్చిమబెంగాల్ అసెంబ్లీలో తిరుగుబాటును టీఎంసీ ఎదుర్కొంటోంది. టీఎంసీ బహిష్కృత నేత రితబ్రత బెనర్జీని అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా పార్టీకి చెందిన 57 మంది ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. స్పీకర్ రతీంద్ర బోస్ కూడా ఈ నియామకాన్ని గుర్తించారు. ఈ క్రమంలో ముందుగా లోక్‌సభలో అసమ్మతికి కళ్లెం వేసేందుకు దిగువ సభలో అడుగుపెట్టాలనే ఆలోచనలో మమతా బెనర్జీ ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# క్రాకోచ్ జనతా పార్టీ తలపెట్టిన నిరసనపై పిల్.. తక్షణ విచారణకు ఢిల్లీ హైకోర్టు నో

**ఇంటర్నెట్ డెస్క్:**

దేశరాజధాని న్యూఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ తలపెట్టిన నిరసన కార్యక్రమం అదుపు తప్పకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలంటూ ఢిల్లీ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. అయితే, ఈ పిటిషన్‌పై తక్షణ విచారణకు హైకోర్టు నిరాకరించింది. జూన్ 6న కాక్రోచ్ జనతా పార్టీ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సేవ్ ఇండియా ఫౌండేషన్ అనే సంస్థ ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలు చేసింది.కాక్రోచ్ జనతా పార్టీ నిరసన కార్యక్రమం నేపథ్యంలో పబ్లిక్ ఆర్డర్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఢిల్లీ పోలీసులు చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలంటూ సేవ్ ఇండియా ఫౌండేషన్ ఈ పిల్‌ను దాఖలు చేసింది. ఈ మేరకు పోలీసులకు మార్గదర్శకాలు జారీ చేయాలని ఢిల్లీ హైకోర్టును అభ్యర్థించింది. ప్రజల మౌలికవసతుల నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని చెప్పింది.నిరసన చేపట్టేందుకు కాక్రోచ్ జనతా పార్టీ భారీ ఎత్తున ఆన్‌లైన్‌లో ప్రచారం చేస్తోందని సంస్థ తన పిటిషన్‌లో పేర్కొంది. భారీ ఎత్తున యువత పాల్గొనేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పింది. ఈ దిశగా ఆన్‌లైన్‌లో ప్రచారంలో ఉన్న కంటెంట్‌లో రెచ్చగొట్టే సందేశాలు ఉన్నాయని తెలిపింది. భద్రతా దళాలను అడ్డుకోవడం వంటి సందేశాలు కూడా ఉన్నాయని వెల్లడించింది.భారీ ఎత్తున జనాలు హాజరు కావాలని కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో పరిస్థితి అదుపు తప్పకుండా ముందస్తు చర్యలు అవసరమని పేర్కొంది. ట్రాఫిక్, ప్రజాభద్రతకు ఇబ్బంది లేకుండా ఢిల్లీలో ఏర్పాట్లు చేయాలని చెప్పింది. ఈ విషయాలపై ఇప్పటికే ఢిల్లీ పోలీసు కమిషనర్‌ను సంప్రదించినా ఇప్పటివరకూ ఎలాంటి మార్గదర్శకాలు జారీ కాలేదని తెలిపింది. చివరకు కోర్టును ఆశ్రయించినట్టు తెలిపింది. అయితే, న్యాయస్థానం మాత్రం ఈ పిటిషన్‌పై తక్షణ విచారణకు నిరాకరించింది.

# కొత్త పార్టీ ప్రకటించిన అన్నామలై.. వచ్చే ఎన్నికల్లో పోటీకి సై..

**చెన్నై:**

మాజీ ఐపీఎస్ అధికారి అన్నామలై కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందన్నారు. కొత్త రాజకీయ ఉద్యమం చేయబోతున్నట్లు అన్నామలై తెలిపారు. భారతీయుడిగా, తమిళుడిగా గర్విస్తున్నానని, తన ఆలోచనలకు అనుగుణంగా ముందుకెళ్లానని స్పష్టం చేశారు. తమిళనాడు అభివృద్ధే తన ప్రథమ ప్రాధాన్యమన్నారు. అన్నామలై శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మార్పు కోసమే బీజేపీలో చేరానన్నారు. రాజీనామా ఆమోదించిన బీజేపీ హైకమాండ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని అన్నారు.

### రాజీనామా గురించి ముందే చెప్పా..

అన్నామలై తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'తమిళనాడులో బీజేపీ ఒంటరిగా పోటీ చేయాలని ఆశించా. 18 నెలలుగా బీజేపీతో విభేదాలు ఉన్నాయి. బీజేపీకి నేను భారంగా ఉండాలనుకోవడం లేదు. అందుకే బీజేపీకి రాజీనామా చేశా. 2025 డిసెంబర్ నెలలోనే అధిష్ఠానానికి రాజీనామా గురించి చెప్పా. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యే వరకు పార్టీలో ఉన్నా' అని అన్నారు.

### కొత్త పార్టీ అవసరమే..

ఆయన మాట్లాడుతూ.. 'ఈ సమయంలో తమిళనాడుకు కొత్త పార్టీ అవసరమా అని అడిగితే.. కచ్చితంగా అవసరమే. ఓ షాపునకు వెళ్లి టూత్‌పేస్టో.. బియ్యమో.. కందిపప్పో కొంటున్నపుడు పది షాపులు తిరుగుతాము. రేటు, నాణ్యత చెక్ చేసి కొంటాం. ఎందుకంటే అవి మన శరీరంలోకి పోయేవి. ఇప్పుడు ఎన్ని పార్టీలు ఉన్నా కూడా పార్టీ నాయకుడు ఎలాంటి వాడో ప్రజలు చూస్తారు. పక్కంటి వాళ్లను చూసినట్లే ప్రజలు మమ్మల్ని చూడబోతున్నారు. దూరం నుంచి ప్రజలకు అభివాదం చేసే రాజకీయాలకు మేము దూరం. కల్ట్ పాలిటిక్స్ నుంచి బయటకు రావాలి. రాజకీయాలను మారుస్తాం అంటున్నారు.. మళ్లీ అదే కల్ట్ పాలిటిక్స్ చేస్తున్నారు. కామన్ మ్యాన్ పాలిటిక్స్ ముందుకు తీసుకురావాలనుకుంటున్నా. కేవలం ముఖ్యమంత్రి కారణంగా మార్పు సాధ్యం కాదు. సర్పంచ్ దగ్గరి నుంచి ముఖ్యమంత్రి వరకు అందరూ నిబద్ధత కలిగిన వాళ్లు ఉంటేనే మార్పు సాధ్యం అవుతుంది' అని అన్నారు.